వాడవాడలా గణపయ్యలు

విద్యుత్ కాంతులతో వెలుగులీనుతున్న మండపాలు

భక్తిశ్రద్ధలతో పూజలందుకుంటున్న గణనాథులు



5 లో



మనం

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం | 25 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 7

# కంపుకొడుతున్న దౌల్తాబాద్

గజ్వేల్ రహదారంతా మాంసం వ్యర్థాలతో మురికి కంపు

విన్నవించినా పట్టించుకోని అధికారులు

నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధులు

చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు

దౌల్తాబాద్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల కేంద్రంలోని రోడ్డుపై మాంసం వ్యర్థాలను ఇష్టం వచ్చినట్లుగా పడవేయడంతో అటుగా వెళ్లే ప్రయాణికులు వాటి ద్వారా వెలువడే దుర్గంధంతో తీవ్ర అవస్థలకు గువుతున్నారు. రోడ్డుపై వేసిన మాంసాన్ని తినడానికి వచ్చే కుక్కలు అటుగా వెళ్లే ప్రయాణీకులకు అడ్డు రావడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అయినప్పటికీ అధికారులు మాత్రం సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోడంలో పూర్తిగా విఫమలమయ్యారనే చెప్పుకోవచ్చు. అయితే దౌల్తాబాద్ మండల కేంద్రంలోని వివిధ మాంసం దుకాణాల ద్వారా వెలువడు చికెన్, మటన్ షాపుల వ్యర్థాలను వ్యాపారస్తులు తమ ఇష్టానుసారంగా దౌల్తాబాద్ - గజ్వేల్, దౌల్తాబాద్-రామాయంపేట రహదారిపై ఇష్టానుసారంగా రోడ్డు పక్కనే పడవేయడంతో అటు వైపుగా వెళ్తున్న ప్రయాణీకులు ప్రయాణం సాగించాలంటే ముక్కు

మిగతా 2లో..







4 లో



## గీతా కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత

### మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్/పాపన్నపేట, సెప్టెంబర్, 24, మనం న్యూస్ః గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని రాజిపేట శివారులో హరితహారంలో భాగంగా ప్రొబేషనరీ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ముందుగా గ్రామం లోని రేణుకా మాత ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఈతవనం

మిగతా 2లో..

## బుజ్జి గణపయ్యను దర్శించుకున్న ఎంపి ప్రభాకర్‌రెడి



## దుర్గమ్మ దేవాలయానికి రూ. 2 లక్షల విరాళం అందించిన గౌడ సంఘం



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ః మండలంలోని మునిగడప గ్రామంలో నూతనంగా నిర్మించితలపెట్టిన దుర్గామాత ఆలయానికి మునిగడప గౌడ సంఘం తరుపున రూ. 2 లక్షల మునిగడప గ్రామ ముదిరాజ్ పెద్దలకు సంఘంకు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌ల కోరిక మేరకు అడిగిన వెంటనే ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షలు అందించడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ ఆలయాల నిర్మాణానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, సర్పంచ్ బాల్ లక్ష్మి ఐలయ్య, ఉప సర్పంచ్ లావణ్య మల్లేశం, నాయకులు ముచ్చపతి బాలయ్య, రాములు , ముచ్చపతి బాలయ్య, హరి గౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు జయప్రదం చేయండి

**ఐలమ్మ జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర కన్వీనర్ రాచమల్ల ఎల్లేష్**



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ః నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం సబ్బండ వర్గాల విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన ధీరవనిత తెలంగాణ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలను ఈనెల 26న జగదేవ్‌పూర్ అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర ఉత్సవాల కమిటీ కన్వీనర్ ఎల్లేష్ కోరారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా మిత్రులతోపాటు తదితరులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## చైతన్య యూత్ ఆధ్వర్యంలో గణనాథునికి కుంకుమార్చన




గజ్వేల్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ః గజ్వేల్ పట్టణంలోని 9వ వార్డులో చైతన్య యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద మహిళలు ఆదివారం కుంకుమార్చన నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వమించారు. అన్ని విఘ్నాలను తొలగించే గణపతి  తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి విఘ్నం కలగకుండా బిఆర్ఎస్ అఖండ మెజార్టీతో గెలిచి మరోసారి ముచ్చటగా మూడవ సారి సీఎం కేసీఆర్ కావాలని కోరారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో గజ్వేల్‌ను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఏసిపి రమేష్, మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి, ఏఎంసి డైరెక్టర్ చీలసాగర్ ప్రవీణ్, కళ్యాణ్,నర్సింగరావు, బాకి స్వామితోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కంపుకొడుతున్న దౌల్తాబాద్

మొదటి పేజీ తరువాయి..

మూసుకొని ముందుకు సాగాల్సి వస్తుందని ప్రజలు, ప్రయాణికులు వాపోతున్నారు. ఈ విషయమై దుకాణ యజమానులను ప్రజలు ఎన్నిసార్లు హెచ్చరించినా వారి తీరులో ఎలాంటి మార్పు రావడం లేదు. పైపెచ్చు అదే రీతిలో మాంసం వ్యర్థాలను అదే ప్రదేశంలో మరింతగా వేయడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మాంసం వ్యర్థాలను రోడ్డుకు ఇరు వైపులా రోడ్డుకు ఆనుకొని వేయడంతో గ్రామస్తులు, అటుగా వెళ్లే ప్రయాణీకుల వాహనాలకు కుక్కలతోపాటు ఇతర జంతువులు అడ్డుగా రావడంతో పలుమార్లు పలువురు వాహనదారులు వాహనంపై నుండి కింద పడి తీవ్రగాయాలైన సంఘటనలూ ఎన్నో ఉన్నాయి. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన దీనిపై సంబంధిత అధికారులు స్పందించి ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈ సమస్యను తీవ్రంగా పరిగణించి వెంటనే శేరిపల్లి బందారం రోడ్డు మార్గంలో మాంసం వ్యర్థాలు వేయకుండా దుర్గంధం వెదజల్లకుండా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. వివిధ రకాల వ్యాపారం చేసే యజమానులు ప్లాస్టిక్ కవర్లు, సంచులు, వివిధ రకాల చెత్తాచెదారాన్ని రోడ్డు పక్కనే పారేయడంతో అక్కడే ఉన్న పందులు వాటిని చించుకుంటూ దుర్వాసన వెదజల్లుతున్నాయి. దీంతో రోడ్డుగుండా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుంది. మండల కేంద్రంలో ఎక్కడ చూసినా వందల సంఖ్యలో కుక్కలు రోడ్లపై తిరుగుతుంటే ప్రజలు వాటిని చూసి బెంబేలెత్తి భయపడుతూ చిన్న పలలు, విద్యార్థులు రోడ్లపై నడపవడానికి చాలా ఇబ్బందికరంగా మారిందని వారు వాపోతున్నారు. అయితే ఈ విషయమై అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.







# గీతా కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత

మొదటి పేజీ తరువాయి..

పెంచేందుకు కేటాయించిన స్థలంలో ఈత మొక్కలు నాటారు. ఈస ందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులవృతుత్లపై ఆధారపడి జీవించే వారిని గత పాలకులు విస్మరించారని ఆరోపించారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ కులవృత్తులపై ఆధారపడి జీవించే వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచాలనే ఉద్దేశంతో వివిధ పథకాలు ప్రవేశపెట్టినట్లు వివరించారు. హరితహారంలో భాగంగా భావితరాలను దృష్టిలో ఉంచుకొని వివిధ రకాల ఫలాలను అందించే మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. రాజపేట గ్రామ శివారులో సుమారు మూడు ఎకరాల్లో రెండు వేల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 800 మొక్కలు నాటుతున్నామని, మరో 1200 మొక్కలు త్వరలో నాటనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ ఛైర్మన్ లావణ్యరెడ్డి, రాజుపేట సర్పంచ్ సరిత సాయి గౌడ్, ఎంపిటిసిలు స్వప్నన దుర్గారావు, జ్యోతి సిద్ధారెడ్డి, సర్పంచ్ యామిరెడ్డి, నాయకులు బిక్షపతిరెడ్డి, పాండురంగారావు, బాబా గౌడ్, నారా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



తొగుట, సెప్టెంబర్, 24, మనం న్యూస్: అంగన్‌వాడి ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ డిమాండ్ చేశారు. తొగుట మండలంలో అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న సమ్మె 14వ రోజుకు చేరుకోగా సమ్మెకు

## యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్

యుఈఈయు సభ్యులు మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు రూ. 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. చట్టం ప్రకారం 15 రోజులు ముందు సమ్మె నోటీసు ఇచ్చి సమ్మెకు వెళ్తున్న అంగన్‌వాడి ఉద్యోలను వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, ప్రజాప్రతినిధులు నిరంకుశంగా అంగన్‌వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టి అంగన్‌వాడిల సమ్మెను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధమైన సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెకు వెళ్తున్న ఉద్యోగులపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్రిటసిటీ ఎంప్లాయిస్ యూనియన్ గజ్వేల్ డివిజన్ ఉపాధ్యక్షుల ఉభాపతి రాజు, తొగుట సెక్షన్ నాయకులు ఎణివాస్, సాదయ్య, రాజు, బాబు, పాషా, శ్రీకాంత్, సాగర్, మహేష్, మల్లేష్, అంగన్‌వాడి ఉద్యోగులు అనిత, మాధవి, వసంత, వీణ, .జ్యోతి, శ్యామల, స్వప్న, కనకలక్ష్మి, కవిత, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడికి కుంకుమార్చన



పాపన్నపేట, సెప్టెంబర్, 24, మనం న్యూస్: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోరి కుర్తివాడ గ్రామంలోని ఫ్రెండ్స్ గణేష్ మండపంలో కుంకుమార్చన పూజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సార గోపాల్ మమత దంపతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వినాయకుడి సన్నిధిలో మహిళలు కుంకుమార్చన పూజతోపాటు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి మంగళహారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు బసవలింగప్ప స్వామి, హరీష్ స్వామి వేదమంత్రాలతో మండప పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని తలపించాయి. మహిళలంతా స్వామి వారి సన్నిధిలోకి ఒకరికొకరు పసుపు కుంకుమలు వాయినంగా ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతా గౌడ్, ఫ్రెండ్స్ గణేష్ మండలి సభ్యులు దినేష్ గౌడ్, పుట్టి రాజు, వేణు, సతీష్, ఆంజనేయులు, శ్రీధర్, ప్రశాంత్, చాకలి సంతోష్, మహేష్ గౌడ్, మన్నె సతీష్ తదితరులు పాల్గొన్నారు. రు.

## ఢిల్లీలో అమృతవాటికకు మట్టి సేకరణ



కొండపాక, సెప్టెంబర్, 24, మనం న్యూస్: దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన వారిని గౌరవించుకునేందుకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఢిల్లీలో నిర్మిస్తున్న అమృతవాటిక కోసం వారి పిలుపు మేరకు మేరీ మట్టీ మేరా దేశ్ కార్యక్రమం చేపట్టినట్లు ఉమ్మడి కొండపాక మండల అధ్యక్షులు మన్నె శశిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కుకునూరుపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కలశంలో పవిత్ర మట్టిని, బియ్యాన్ని సేకరించి ఆ కలశానికి కుకునూరుపల్లి మండల కేంద్రంలోని రామాయలయం దేవాలయంలో దుద్దెడ గ్రామంలో శంభుదేవుని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేకరించిన పవిత్ర మట్టిని, బియ్యాన్ని ఢిల్లీకి పంపిస్తామన్నారు. ఈ మట్టితో ఢిల్లీలోని జాతీయ యుద్ధస్మారక స్థూపం పక్కనే అమృత వాటిక పేరుతో ప్రత్యేక స్థూపాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ ప్రతీకగా ఈ అమృత వాటిక నిలుస్తుందన్నారు. అమరవీరులకు గౌరవ సూచికంగా దేశంలోనివివిధ గ్రామాల్లో ప్రత్యేక శాసనాలు కేంద్రం రాబోయే రోజుల్లో ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మజీద్ కమిటీ అధ్యక్షుల సమక్షంలో ముస్లిం సోదరుల ప్రత్యేక సమావేశం

దుబ్బాక, సెప్టెంబర్ 24, మనం న్యూస్: జామా మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఖలీల్ అధ్యక్షతన దుబ్బాక గ్రామ ముస్లిం సోదరుల సమావేశం జామా మజీద్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో జామా మజీద్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియమించారు. జామా మజీద్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా మహమ్మద్ రంజాన్ మియా, మహ్మద్ జాకీర్ హుస్సేన్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ షాదుల్, మొహమ్మద్ అహ్మద్ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ మునీర్, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ హాజీబాబా, కోశాదికారిగా మహమ్మద్ హుస్సేన్ (బాబు), సలహాదారులుగా మహమ్మద్ మైనుద్దీన్, మహమ్మద్ హమీద్, సభ్యులుగా హమమ్మద్ హకీమ్ బాబా, మహమ్మద్ షారూఖ్, హమమ్మద్ బాబా, మహమ్మద్ రజాక్, మహమ్మద్ అమీనుద్దీన్, మహమ్మద్ షబ్బీర్, మహమ్మద్ షాదుల్, మహమ్మద్ సజీల్‌లను మసీద్ కమిటీ అధ్యక్షులు ఖలీల్ నియమించినట్లు తెలిపారు.

## చందాపూర్ వినాయక మండపంలో అన్నదానం



తొగుట, సెప్టెంబర్, 24, మనం న్యూస్: తొగుట మండలం చందాపూర్ గ్రామ వినాయక మండపంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చందాపూర్‌లోని త్రిశూల్ యూత్ యువకులు గ్రామ సర్పంచ్ బొడ్డు పద్మ నర్సింలు యాదవ్ విగ్రహదాతతోపాటు ఆదివారం చందాపూర్ సర్పంచ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. గ్రామంలోని ప్రలజందరూ ఆరోగ్యంగా ఉండాలని, సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ వినాయకున్ని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు శ్రీకాంత్, బొడ్డు నరేందర్, నారిశెట్టి మహేందర్, ఏనుముల శ్రీనివాస్, డీలర్ బొడ్డు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

కొండపాక, సెప్టెంబర్, 24, మనం న్యూస్: బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని గణేష్ మండపం వద్ద ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ విగ్రహ మంటపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిష్టించిన గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమేష్ పంతులు, గోనె శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## మృతుని కుటుంబానికి తక్షణ సాయంగా 50 కిలోల బియ్యం అందజేత

### ఏఎంసి వైస్ ఛైర్మన్ ఉపేందర్‌రెడ్డి



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 24, మనం న్యూస్: జగదేవ్‌పూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో మస్కూరి నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. ఏఎంసి వైస్ ఛైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులకు తక్షణ సాయం కింద 50 కిలోల బియ్యం అందించారు. ప్రభుత్వం తరుపున వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.

# వాడవాడలా గణపయ్యలు



సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ః తొలి పూజలందుకునే గణనాథున్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జిల్లా కేంద్రంలో అన్ని వినాయక మండపాల వద్ద ఘనంగా వేడుకుంటున్నారు. భారీ సెట్టింగ్‌లతో, విద్యుత్ కాంతులతో మండపాలు ఏర్పాటు చేసి చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు అత్యంత భక్తిభావంతో ప్రతి ఒక్కరు గణనాథున్ని పూజిస్తున్నారు. గతంకంటే ఈసారి గణేష్ ప్రతిష్టలు అధికంగా కాగా పోలీసుల నిబంధనల మేరకు వాటిని ప్రతిష్టించారు. కొన్ని మండపాల వద్ద నిత్యాన్నదానం నిర్వహించగా మరికొన్ని మండపాలలో తొమ్మిది రోజుల్లో భాగంగా ఒకరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కుంకుమార్చనలు, సత్యనారాయ ణ వ్రతాలతో మండపాల వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పూజిస్తున్నారు. వివిధ రూపాలలో గణేష్ విగ్రహాలను ప్రతిష్టించగా భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ప్రతి సంవత్సరం ప్రకృతిని కాపాడి భవిష్యత్ తరాలకు మంచి వాతా వరణాన్ని అందిచేందుకు మట్టి గణపతులపై ఇటు స్వచ్ఛంద సంస్థలు, అటు



ప్రభుత్వము అవగాహన కల్పించగా ఈసారి మట్టి గణపతులు ఎక్కువగా ప్రతిష్టించారు. గణేష్‌లను తయారు చేసే మండపాలను ఈసారి గతంటే ఎక్కువవడంతో వినాయక విగ్రహాలు కూడా ఎక్కువగానే మిగిలాయి. ఈసారి ఎన్నికలు దగ్గరపడడంతో రాజకీయ నాయకులు మండపాల వద్ద ప్రత్యక్షంగా నిర్వాహకులతోపాటు పాల్గొంటున్నారు. పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ ప్రతి మండపం వద్ద నిర్వాహకులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. శ్రీ వరదాంజనేయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రుల్లో భాగంగా ప్రతి రోజు కుంకుమార్చన, ప్రత్యేక పూజలతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సావర్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద ప్రత్యేక పూజలతోపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కొందరు మండ ప నిర్వాహకులు ఐదు రోజులు ప్రతిష్టించి శనివారం రాత్రి నిమజ్జనం అట్టహాసంగా నిర్వహిం చారు. డిజే సౌండ్ సిస్టమ్‌తో, బ్యాండ్ సౌండ్‌తో నృత్యాలు చేసుకుం టూ అత్యంత వైభవంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. పిఎస్ఆర్ అపార్ట్‌మెంట్‌లో అపార్ట్‌మెంట్ అసోసియేషన్ వారు వినాయకున్ని ప్రతిష్టించి శనివారం సాయంత్రం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల కోలాటాలతో, దాండియా ఆటలతో, డాన్స్‌లతో భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం సెలవు ఉండడంతో కొన్నిబ్యాంకుల సిబ్బంది బ్యాంకులో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమానికి హుషారుగా పాల్గొని నిమజ్జనం నిర్వహించారు. వారం రోజులు బిజీగా గడిపే సిబ్బంది నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. కళాశాలల్లో ఏర్పాటు చేసిన వినాయకులను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించి శనివారం సాయంత్రం నిమజ్జనం నిర్వహించారు. ప్రతి రోజు పోలీసుల పర్యవేక్షణలో మండపాల నిర్వాహకులు నవరాత్రి ఉత్సవా లను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.

### పలు గణనాథులను సందర్శించిన మున్సిపల్ ఛైర్మన్

పట్టణంలోని 24వ వార్డులో శ్రీసాయి విఘ్నేశ్వర్ ఫ్రెండ్స్ యూత్, లయన్స్





యూత్ గణపతులను సిద్దిపేట మున్సిపల్ ఛైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు దర్శించుకున్నారు.














### అన్నదానంలో పాల్గొన్న బీజేపి జిల్లా అధ్యక్షులు

పట్టణంలోని 21వ వార్డులోని శ్రీనివాస్ నగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుల వద్ద అన్నదానంలో బీజేపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.









# అందుబాటులో ఉండే అభ్యర్థిని గెలిపించాలి

**-ఎమ్మెల్సీ సత్యనారాయణ**

**-ఘనంగా గురుపూజోత్సవం**


**-1800 మంది ఉపాధ్యాయులకు పురస్కారాలు**

సంగారెడ్డి, సెప్టెంబర్ 24, మనం న్యూస్ః ఆరోగ్యం సైతం లెక్కచేకుండా నిత్యం ప్రజల మధ్య ఉంటున్న వ్యక్తి చింతా ప్రభాకర్ అని, మనకు అందుబాటులో ఉండే అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం మనకు ఉందని ఎమ్మెల్సీ సత్యనారాయణ అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని గోకుల్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి, కంది, కొండాపూర్ ప్రైవేటు విద్యా సంస్థలు, ప్రభుత్వ జూనియర్ కళశాలలు, డిగ్రీ కళాశాలల అధ్యపకులు 1800 మంది ఉపాధ్యాయులకు సన్మానించి పురస్కారాలు అందించారు.ఈ కార్యక్రమంలో చింతా ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఉన్నత





విలువలు నేర్పించాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీ సత్యనారాయణ ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి అడ్రస్ లేకుండా పోయారని పేర్కొన్నారు. సంగారెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ సరైన అభ్యర్థిని ప్రకటించారన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటున్న వ్యక్తి కావాలా లేక అడ్రస్ లేని వ్యక్తి కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. అనంతరం విద్యాసంస్థల నేతలు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కేజీ టు పిజి ఉపాధ్యాయులకు సన్మానించిన చింతా ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. విశాల హృదయంతో ఉపాధ్యాయులను సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. గురువులను పూజిస్తే విజయాలు వరిస్తాయని, రానున్న రోజుల్లో చింతా ప్రభాకర్ విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ విజయలక్ష్మి రవి, గ్రంథాలయ సంస్థ నరహరి రెడ్డి, సిడిసి ఛైర్మన్ కసాల బుచ్చిరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ ప్రభు గౌడ్, మాజీ సిడిసి ఛైర్మన్ విజేందర్‌రెడ్డి, డా. శ్రీహరి, బిఆర్ఎస్ నాయకులు ఆత్మకూరు నాగేష్, నక్క నాగరాజు గౌడ్, కౌన్సిలర్ రామప్ప, కార్యదర్శి నర్సింలుతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌కు అభినందనలు

గజ్వేల్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్, సభ్యులను నియమించగా ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌గా బక్కి వెంకటయ్యను నియమించారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి దౌల్తాబాద్ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు బండారు దేవేందర్, మాల మహానాడు రాష్ట్ర యువన విభాగం కార్యదర్శి నీరుడి స్వామిలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చిప్పల యాదగిరి, సాహసం జిల్లా అధ్యక్షులు కొడకండ్ల నర్సింలు, అభినవ అంబేద్కర్‌జిల్లా అధ్యక్షులు బైరం శివకుమార్, మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రాజు, సాహసం గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు ఎడ్ల బాబు, రాయపోల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పుట్టరాజు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎఫ్‌డిసి ఛైర్మన్ పరామర్శ



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల ప రిధిలోని అంతాయగూడెం గ్రామానికి చెందిన పిట్టల ఎల్లయ్య శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎఫ్‌డిసి ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. వారి వెంట మండల పిఏసిఎస్ ఛైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, సర్పంచ్ తీగుల్ల సత్యం, మండల ముదిరాజ్ సంఘం యువజన అధ్యక్షులు సురేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాచం ఫౌండేషన్ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా వి. నరేందర్



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ః జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో కాచం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గురువులను ఘనంగా సన్మానించారు. జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో టిజిటి తెలుగు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వి. నరేందర్‌ను ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాచం ఫౌండేషన్ ఛైర్మన్ డా. కాచం సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ సమాజలోఉ న్నత స్థానం గురువులదేనని, నవసమాజ నిర్మాతలు గురువులేనన్నారు. నరేందర్ కరోనా సమయంలో విద్యార్థుల ఆన్‌లైన్ చదువు కోసం ప్రత్యేక కృషి చేశారని, యూట్యూబ్ ఛానల్‌లో కొన్ని పాఠాలు వీడియోల రూపంలో అందించార న్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తనవంతు సహాయం కూడా అందిస్తున్నారని, ఇలాంటి గురువులను గౌరవించడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద గుప్త, ఏఎస్‌పి పోల విజయ్‌కుమార్, ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వర్, వైశ్య వికాస వేదిక గౌరవ సలహాదారులు దైవాదీనం తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు

అమీన్‌పూర్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ః అమీన్‌పూర్ మండలం జయలక్ష్మి నగర్ కాలనీలో కేఎస్‌జి యువసేన సభ్యులు సుజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుకాట సుధా శ్రీనివాస్ గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మా ట్లాడుతూ సుజయ్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుని పూజలు ఘనం గా నిర్వహించారని, అందరూ సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో ఉండాలని గణేషుడిని కోరుకోవడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రెసిడెంట్ శశిధర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మన్నె రవిందర్, కౌన్సిలర్ మున్న, ట్రెజరర్ సుధాకర్, జనరల్ సెక్రటరీలు రమేష్ యాదవ్, కుమ్మరి మహేష్, మాజీ వైస్ ఎంపిపి శ్రీనివాస్, నాయకులు రవిందర్, రవి గౌడ్, ఈశ్వర్ గౌడ్, మహిపాల్‌రెడ్డి, విజయ్, బిక్షపతి, మల్లేష్, అప్పారావు, సిద్ధు, ఎల్లయ్య, సురేష్, కృష్ణరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా పోటీలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు



జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ః సిద్దిపేట జిల్లా స్థాయిలో నిర్వహించిన అండర్ 19 ఎస్‌జిఎఫ్ బాలికల కబడ్డీ టోర్నమెంట్ ఎంపికల్లో జగదేవ్‌పూర్ మోడల్ స్కూల్, కళాశాల తృతీయ స్థానం సాధించి ఉత్తమప్రతిభ కనబరిచారు. ఈస ందర్భంగా ఉమ్మడి జిల్లా పోటీలకు పాఠశాల తరుపున ముగ్గురు విద్యార్థులు, ఇంటర్ ప్రథమ సంవత్సరం నుండి శిరీష, ద్వితీయ సంవత్సరం నుండి రమాదేవి, సి.హెచ్ అశ్విని, ఉమ్మడి జిల్లా పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ స్టీవరాజు , ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా వారికి ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, పిడి అనంతరాములు చారిని విద్యార్థులను అభినందించారు.

## కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

గజ్వేల్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ః గజ్వేల్ పట్టణంలోని 12వ వార్డులో కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినాయకుడికి గంధంతో అభిషేకం పూజలో పాల్గొన్నారు. మహిళలు కుంకుమార్చనలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరినీ వినాయకుడు చల్లగా చూడాలన్నారు. చిన్నపిల్లలందరూ చక్కగా చదువుకొని రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. నేడు సాయంత్రం అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండి ప్రేమ్, బండ స్వామి, నాగేందర్‌రావు, చందు, బిక్షపతి, అశోక్, మల్లేశం, నాగరాజు, విజయ్, శ్రీకాంత్, స్వామి, భాను, బాల్‌రాజులు పాల్గొన్నారు.





## ఉపాధ్యాయులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు

సిద్దిపేట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ ప్రతినిధిః నిత్యం పాఠాలు బోధిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే ఉపాధ్యాయులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు అన్నారు. ఆదివారం మంత్రిహరీష్ రావు ఆదేశాల మేరకు పట్టణంలోని ఆంబిటస్ స్కూల్‌లో ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులకు డిఎంహెచ్‌ఓ ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు మంజుల రాజనర్సు వైద్య పరీక్షలు ప్రారంభించారు. ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు ఎక్కువ సమయం విద్యార్థులతో గడిపి ఆరోగ్యంపై అశ్రద్ధ వహిస్తున్నారని , మంత్రి హరీష్‌రావు చొరవతో ఈ వైద్య శిభిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వైద్య శిభిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రైవేటు ఉపాధ్యాయులకు ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఉపాధ్యాయులు పట్టణ పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలని, తమ ఇరుగుపొరుగు వారికి చెత్తపై అవగాహన కల్పించాలన్నారు. 37 పాఠశాలలకు చెంది. 1200 మంది ఉపాధ్యాయులకు వైద్య పరీక్షలు నిర్వహించిన ట్లు తెలిపారు. పాల్గొన్న వారిలో సుమారు 58 రకాల పరీక్షలు నిర్వహించినట్లు డిఎంహెచ్‌ఓ కాశీనాథ్ తెలిపారు. రక్త పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి మెగా క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యం అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుండ్ల యోగేందర్, బిఆర్ఎస్ నాయకులు మరుపల్లి శ్రీనివాస్ గౌడ్ , డా. శ్రీకాంత్ , ఆయా పాఠశాలల కరస్పాండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గ్రూప్ - 1 పరీక్ష రద్దు

### అసమర్థ పాలకుడు సీఎం కేసీఆర్

### బీజేపి అసెంబ్లీ కో కన్వీనర్ బండారు మహేష్

గజ్వేల్, సెప్టెంబర్ 24, మనం న్యూస్ః ప్రభుత్వ అసమర్థ పాలన, సీఎం కేసీఆర్ చేతకానితనంతోనే గ్రూప్ - 1 పరీక్ష మరోసారి రద్దయిందని, దీని ద్వారా ఎంతో మంది అభ్యర్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని గజ్వేల్ బీజేపి నోయజవకర్గ కో కన్వీనర్ బండారు మహేష్, మండల పార్టీ అధ్యక్షుల పంజాల అశోక్ గౌడ్‌లు అన్నారు. ఆదివారం రోజున వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగుల పాలిట శాపంగా కేసీఆర్ మారారని, నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చి రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తానన్న సీఎం నేడు ఉద్యోగాలు ఇవ్వకుండా నాటకాలాడుతున్నాడన్నారు. లక్షలాది మంది నిరుద్యోగులు ఎంతో ఆశలతో ఎన్నో కలలు కంటూ రాత్రింబవళ్లు నిద్రాహారాలు మాని కష్టపడి చదివి పరీక్షలు రాస్తే ఏదో ఒక కారణంతో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి, నిరంకుశత్వ విధానంతో పరీక్షలు రద్దు కావడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం టిఎస్‌పిఎస్‌సిని వెంటనే రద్దు చేసి గ్రూప్ -1 అభ్యర్థులకు నష్టపరిహారంగా రూ. లక్ష చొప్పున ప్రకటించి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు వంజరి రాజు, పంజాల



వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ములుగు ప్రవీణ్, ఇప్ప స్వామి నడిగొప్పుల వినోద్, శివమల్ల శ్రీకాంత్ గౌడ్, కిసాన్ మోర్చ అధ్యక్షులు పంజా బాలయ్య, నాయకులు బాలగౌడ్, బోయిని సత్యంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య ఉద్యమాల ద్వారానే అధికారం



సిద్దిపేట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ ప్రతినిధిః ఐక్య ఉద్యమాల ద్వారానే అధికారం సాధించవచ్చని బిసి కుల సంఘాల ఐక్య వేదిక ప్రతినిధులు పిలుపునిచ్చారు. స్థానిక విపంచి నిలయంలో జరిగిన బిసి కుల సంఘాల ఐక్య వేదిక సమావేశంలో కో ఆర్డినేటర్ పోచబోయిన శ్రీహరి యాదవ్, కన్వీనర్ ఆలకుంట మహేందర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసి కుల సంఘాలు చేతి వృత్తులపై ఆధారపడి ఉంటున్నారని, ఎవరికి వారిగా కులాల వారీగా విడివిడిగా పోరాడితే హక్కులను సాధించుకోలేమని, ఐక్య ఉద్యమాల ద్వారానే అధికారం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దండుగుల రాజ్యలక్ష్మి, ప్రభాకర్ వర్మ, ఐలయ్య, ఎల్లయ్య, భూంపల్లి శ్రీహరి, దరిపల్లి శ్రీనివాస్, ఆకుల ప్రశాంత్, గడ్డం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం గ్రూప్ - 1 పరీక్ష రద్దు

### -టిఎస్‌పిఎస్‌సిని వెంటనే ప్రక్షాళన చేయాలి

### -లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్



సిద్దిపేట, సెప్టెంబర్ 24, మనం న్యూస్ ప్రతినిధిః ఉద్యోగ నియామకాలపై రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఉద్యోగుల్లో జవాబుదారీతనం, పారదర్శకత లోపించి నిర్లక్ష్యం తారాస్థాయికి చేరుకొని అవినీతి అక్రమాలకు పాల్పడుతుందని, ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనంగా గ్రూప్ - 1 పరీక్ష రెండవసారి రద్దవడం అని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మొదటి సారి గ్రూప్ - 1 పరీక్ష ప్రశ్నాపత్రం లేకేజీకి బాధ్యులైన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడంతో రెండవసారి ఆగమేఘాల మీద ప్రతిష్టకు పోయి ఆదరాబాదరాగా నిర్వహించి ప్రభుత్వం అబాసుపాలైందని విమర్శించారు. పరీక్షకు హాజరైన వారిని వేలిముద్రలు తీసుకోకుండా పరీక్షను నిర్వహించడంపూర్తిగా ప్రభుత్వవైఫల్యమని, ఇందుకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. రాష్ట్రంలోనే అత్యున్నత స్థాయి ఉద్యోగులను ఎంపిక చేసే సర్వీస్ కమీషన్ నిర్లక్ష్యంగా బయోమెట్రిక్ లేకుండా అదనంగా 258 ఓఎంఆర్ షీట్‌లు చేర్చడం, నోటిఫికేషన్‌లో పేర్కొన్న న్నియాలను కమీషన్ పాటించకపోవడం, కోర్టులకెఓ తప్పుడు వివరాలతో కౌంటర్ వేయడం వంటివి ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల, వారికి ఉద్యోగ కల్పన పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను పూర్తిగా ప్రక్షాళన ఏచసి ప్రజల్లో నమ్మకం కలిగించేలా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన సూచించారు.

# చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించేవరకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ మద్ధతు

### ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఉడుముల భాస్కర్‌రెడ్డి



చేర్యాల, సెప్టెంబర్, 24, మనం న్యూస్ః చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ముందుంటుందని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఉడుముల భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం 14వ రోజుకు చేరుకున్న దీక్షలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు పాల్గొన్నారు. జేఏసి నిర్వహిస్తున్న ఈ పోరాటానికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరుపున రూ. 10 వేలు అందించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ కీలక పాత్ర పోషించిందన్నారు. నేడు చేర్యాల ప్రాంత ప్రజల ఆకాంక్ష చిరకాల కోరిక అయిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ సాధించేంతవరకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి బద్దిపడగ నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు అయిత కృష్ణమూర్తి, పెద్ది రాజయ్య, బుక్క రాజు, లింగ నర్సింలు, పాల లక్ష్మీనారాయణ, సముద్రాల లింగం, ఆకుల లక్ష్మణ్, కలకుంట్ల శ్రీధర్, పర్వాటకం చంద్రారెడ్డి, చంద్రపవన్ మున్నా, భాస్కర్, సైకం రవిందర్‌రెడ్డి, మంచాల అంజయ్య, పొన్నం నాగరాజు, జైన ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసి ఛైర్మన్ రామల్ల పరమేశ్వర్, జేఏస నియోజకవర్గ నాయకులు అందె అశోక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూమిగారి మనోహర్, కొమురవెల్లి దేవస్థాన



డైరెక్టర్ కందుకూరి సిద్ధిలింగంతోపాటు తదితరులు పాల్గొన్నారు.